సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

మంగళవారం 4-2-2025

సంపుటి: 20 సంచిక: 265

పేజీలు: 8 వెల: రూ.1

# రథసప్తమి శుభాకాంక్షలు



మా ఖాతాదారులకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, అనధికారులకు,ప్రతి ఒక్కరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఆ సూర్యభగవానుని ఆశీస్సులుఅందరికీ ప్రాప్తించాలని ఆశిస్తూ..

మీ...

## సూర్యనమస్కారాలు చేయండి... నిత్యం ఆరోగ్యంగా ఉండండి

1. ఓం మిత్రాయ నమః
2. ఓం రవయే నమః
3. ఓం సూర్యాయ నమః
4. ఓం భానవే నమః
5. ఓం ఖగాయ నమః
6. ఓం పూష్ణే నమః
7. ఓం హిరణ్యగర్భాయనమః
8. ఓం మరీచయే నమః
9. ఓం ఆదిత్యాయ నమః
10. ఓం సవిత్రే నమః
11. ఓం అర్కాయ నమః
12. ఓం భాస్కరాయ నమః





# సామాన్యుడే..

- పరుగులు పెట్టిన రూ.100, ఉచిత దర్శనాలు
- ఎమ్మెల్సీ కోడ్‌తో తగ్గిన వీఐపీల తాకిడి
- అవగాహన కల్పించడంలో తడబాటు
- మొహమాటాలకు పోని ప్రజాప్రతినిధులు
- పాస్‌లు అందలేదని దోనర్లు అసంతృప్తి

# ప్రత్యక్ష నారాయణుడు

- వివరాలు చివరి పేజీలో












• ఎడిటోరియల్

# సమరయోధుల్ని కించపర్చొద్దు!

**1947**లో భారతదేశానికి వచ్చింది రాజకీయ స్వాతంత్ర్యమేనని, అయోధ్య రామమందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిన రోజే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని కొన్ని రోజుల క్రితం ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యానించారు. దేశ స్వాతంత్రోద్యమం కోసం ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలు వాళ్ల మద్దతుదారులు తరచూ చేసే తప్పుడు వ్యాఖ్యానాల మీద మన ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇప్పటి వరకూ చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బహుశా మన స్వాతంత్ర్యోదమ వీరులు ఇలాంటి పరిణామాలను ఊహించి కూడా ఉండరు. అయోధ్య రామ మందిరంలో విగ్రహ విష్కరణ జరిగిన రోజునే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వచ్చిందన్న మోహన్ భాగవత్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏ దేశం కూడా తన సొంత స్వాతంత్ర్య ఉద్యమాన్ని, భవిష్యత్ తరాల కోసం తమ ప్రాణాలనే పణంగా అర్పించిన జాతి నిర్మాతలను ఈ రకంగా కించపరచుకోవదు. అసలైన స్వాతంత్ర్యం 2014లో వచ్చిందనే బోగస్ వాదన అశాస్త్రీయ మత భావోద్వేగాలను రెచ్చగొట్టడం నుంచి పుట్టుకువచ్చింది. ఆర్ఎస్ఎస్–బీజేపీలు కూడా ఇస్లాం ఛాందసవాదులు, ఫాసిస్టు శక్తుల మాదిరే ఒంటెద్దువాదం, మత ఛాందస భావజాలానికి మించి ఎదగలేకపోయాయి. దేశభక్తి, జాతీయతల గురించి చర్చించేటప్పుడు కూడా వాళ్ల వాదనలలో రాజ్యాంగ సూత్రాలైన సమానత్వ, సహోదరత్వ భావాల పట్ల విశ్వాసలేమితో నిండివుంటాయి. దేశ భక్తి, జాతీయతలు ఎన్నటికీ మత సంబంధిత విలువలు కాదన్న వాస్తవాన్ని ఆర్ఎస్ఎస్ ఎన్నటికీ అర్థం చేసుకోజాలదు. కాసేపు 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాలేదనే అనుకుందాం. రాముడికి గుడి కట్టించేస్తే దేశానికి సార్వభౌమాధికారం లభించినట్లు సంబరం చేసుకోవచ్చా? ఆర్ఎస్ఎస్ దృష్టిలో వలస పాలన అంతం కావడమా లేక గుడి నిర్మాణమా ఏది అసలైన స్వాతంత్ర్య విధానానికి తార్కాణం. ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తే ఆర్ఎస్ఎస్, బీజేపీలు భారత స్వాతంత్ర్యోద్యమాన్ని, దేశ భవిష్య నిర్మాణం కోసం తమ అశువులు తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్యోద్యమ వీరులని ఎంతలా అవమానిస్తున్నాయో తేటతెల్లం అవుతుంది. రామమందిరం నిర్మించిన మోడీ కన్నా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నందుకు ఏళ్ల తరబడి కారాగారవాస శిక్ష అనుభవించిన దేశభక్తుల ఆత్మనిర్భరత ఏ రకంగా తక్కువ అవుతుంది? దేశంలోని ప్రతి భారతీయుడు స్వాతంత్ర్యోద్యమ ఘన వారసత్వానికి వారసుడే. భగత్‌సింగ్ నుంచి మహాత్మాగాంధీ వరకు మన స్వాతంత్ర్య ఉద్యమ పోరాట యోధులను ప్రతి పౌరుడూ గర్వకారణంగా భావించాల్సిన అవసరం ఉన్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఆరు దశాబ్దాల పాటు ప్రజలతో ఉన్న ఈ చైతన్యం మూలంగానే రాములోరికి గుడి లేకపోవడాన్ని లోటుగా ఏనాడూ భావించలేదు. నిజానికి దేశంలో వేలు, లక్షల సంఖ్యలో రామాలయాలు ఉన్నాయి. ఆ ఆరు దశాబ్దాల కాలంలో ప్రజల హక్కులు, సాధికారత, సమానత్వం, సమన్యాయం ఈ విలువలే స్వేచ్ఛా దేశానికి ప్రతీకగా నిలిచాయి. తప్ప మతాధిపత్యానికి, మత వివక్షకు ఏనాడు తావియ్యలేదు. పేదరికాన్ని నిర్మూలించాలి అనేది ప్రభుత్వాల ఉదాత్త లక్ష్యంగా నిలిచింది. తప్ప మందిరాన్ని నిర్మించాలి అన్నది ఏనాడూ లక్ష్యంగా లేదు. ఇప్పుడు కూడా మోడీ ముందు భారతీయుడిని అనాల్సి వచ్చిందే తప్ప ముందు హిందువని అనలేదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్న వ్యాఖ్యలపై బీజేపీ తన వైఖరి ఏమిటో స్పష్టం చెయ్యకుండా ఈరోజు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న పోరాటం ఒక రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా కాదు రాజ్యానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం అన్న వ్యాఖ్యలను పట్టుకుని యాగీ చెయ్యాలని చూస్తున్నాయి. మోడీ ప్రభుత్వం రాజ్యానికి సంబంధించిన అన్ని ప్రజాస్వామిక సంస్థలను కబళించేసింది. కాబట్టి ఈ పరిస్థితుల్లో అధికార పార్టీని ఎదుర్కోవడం అంటే, అసమాన పోరాటమే అని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఏకపక్షంగా మారిన పోలీసు యంత్రాంగం, ఈడీ, సీబీఐ, న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్, మీడియాలతో ప్రతిపక్ష పార్టీలు పోరాడవలసి వస్తుందని రాహుల్ గాంధీ లెక్కలేనన్ని సార్లు ప్రకటించారు. భారతదేశానికి, భారత రాజ్యాంగానికి మధ్య ఉన్న భేదాన్ని బీజేపీ కావాలనే విస్మరిస్తున్నది. ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ప్రభుత్వ యంత్రాంగంతో బీజేపీ చేసిన పోరాటంగా భావిస్తుందా? రాజ్యాధికారానికి వ్యతిరేకంగా మారడడం ప్రజల ప్రాథమిక హక్కు దానికీ, దేశానికి సంబంధం లేదు. కానీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని, దేశ స్వాతంత్ర్యాన్ని తులనాడడం మాత్రం కచ్చితంగా దేశద్రోహమే.



# ఈ సెక్స్ సైకోను.. ఏం చేయాలి?

**ఆడపిల్లల తల్లిదండ్రులు గజగజా వణికిపోయే ఘటన ఇది.. ఒక్కడు.. ఒకే ఒక్కడు.. వందలమంది అమ్మాయిలను చెరబట్టాడు.. ప్రేమ పేరుతో కొంతమందిని, డ్రగ్స్‌కి అడిక్ట్ చేసి మరి కొంతమందిని డబ్బుల ఆశచూపి ఇంకొం తమందిని లోబర్చుకున్నాడు. నమ్మి వచ్చిన అమ్మాయిలతో సెక్స్ చేస్తూ బెడ్ రూమ్‌లో సీక్రెట్ కెమెరాతో షూట్ చేశాడు. ఇంకొంతమంది అమ్మాయిలను వీడియో కాల్ చేసి అమ్మాయిలతో లైవ్ సెక్స్ చేసి వీడియో రికార్డ్ చేసి అన్ని వీడియోలు హార్డ్ డిస్క్‌లో సేవ్‌చేశాడు. ఒక్కరు కాదు ఇద్దరు కాదు.. వందలాది అమ్మాయిలు.. ఎలా ట్రాప్ చేస్తాడో తెలీదు..ఆ అమ్మాయిలు ఎలా లొంగుతారో తెలీదు.. వాళ్ళని సెక్స్‌కి ఎలా ఒప్పిస్తాడో తెలీదు.. రికార్డ్ చేసిన వీడియోలు చూపించి ఆ అమ్మాయిలను వేధిస్తాడు.. అవసరమైతే ఆ వీడియోలు పోర్న్‌సైట్స్‌కి అమ్మే స్తాడు.. ఇదంతా మస్తాన్ సాయి సైకోయిజానికి ఉదాహరణ మాత్రమే..**

గుంటూరుకు చెందిన మస్తాన్ సాయి.. గతంలో హీరో రాజ్‌తరుణ్, లావణ్య వ్యవహారంలో తెరమీదికి వచ్చాడు. అంతకుముందు వరలక్ష్మి టిఫిన్స్ సెంటర్లో డ్రగ్స్ అమ్మిన కేసులో అరెస్ట్ అయ్యాడు. ఆ తర్వాత గుంటూరు సుభాని హోటల్ యజమాని కొడుకులకు డ్రగ్స్ అమ్ముతూ మరోసారి అరెస్ట్ అయ్యాడు. అంతకుముందు లావణ్య పెట్టిన కేసులో అరెస్ట్ అయ్యాడు. అయినా మారలేదు.. ఇలా జైలుకి వెళ్లి అలా బయటకు వచ్చేస్తాడు.. అసలు ఇలాంటి ఉన్మాదులకి బెయిల్ ఎలా దొరుకుతుందో అర్థం కాదు.

తాజాగా మరోసారి నార్సింగి పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అమ్మాయిల న్యూడ్ వీడియోలు ఉన్న హార్డ్‌డిస్క్‌ను లావణ్య నుంచి లాక్కునే ప్రయత్నంలో ఆమెపై దాడి చేసి పోలీసులకి దొరికిపోయాడు. నిజానికి ఆ హార్డ్‌డిస్క్‌లో తన వీడియోలు డిలీట్ చేయడానికి లావణ్య అతని నుంచి ఆ హార్డ్‌డిస్క్ కాజేసింది. అలా డిలీట్ చేసే క్రమంలో అందులో వందలమంది అమ్మాయిల న్యూడ్ వీడియోలు చూసి పోలీసులకి ఆ హార్డ్ డిస్క్‌ని పోలీసులకి అప్పగించింది. దీంతో ఇతగాడు అసలు వ్యవహారం బయటపడింది.

నిజానికి ఆ వీడియోల్లో అమ్మాయిలంతా వాళ్ళ సంపూర్ణ అంగీకారంతోనే సెక్స్ చేస్తున్నారు. న్యూడ్ వీడియోకాల్స్‌లో సహకరిస్తున్నారు. కానీ వారికి అతను ఆ వీడియోలని రికార్డ్ చేస్తున్నాడని తెలీదు. అతను తన దగ్గర వీడియో ఉందని అతను చెప్పాక నరకం అనుభవిస్తున్నారు

ఆ వీడియోలతోపాటు ఆ అమ్మాయిలతో మాట్లాడిన కాల్స్‌ని సైతం రికార్డ్ చేసి హార్డ్‌డిస్క్‌లో స్టోర్ చేశాడు. ఆ ఆడియోలో అమ్మాయిలు చాలా దీనంగా వేడుకుంటూ తమ వీడియోలు బయటపెట్టొద్దని ఏడుస్తూ బతిమాలుకుంటున్నారు. వారితో ఆ రాక్షసుడు మాట్లాడుతున్న విధానం వింటే.. వీడి మానవ పుట్టుకే పుట్టాడా ? అనిపిస్తుంది.

ఇక్కడ అమ్మాయిల తప్పు కూడా ఉంది కదా అనుకోవచ్చు. అవును కచ్చితంగా ఉంది. ఆటగాడి మాటలకు పడిపోయి, డ్రగ్స్‌కి అలవాటుపడి, డబ్బుకు లొంగిపోయి.. ఇలా చాలా కారణాలతో వాళ్ళు ఆ కామ పిశాచికి లొంగిపోతున్నారు. తప్పో ఏది ఒప్పో తెలుసుకోలేని స్థితిలో ఇవాళ్టి ఆడపిల్లలు లేరు. అన్నీ వాళ్ళకి తెలుసు.. కానీ కొన్ని బలహీన క్షణాల్లో ఇలాంటి దుర్మార్గులని నమ్ముతారు.. పెళ్లికాక ముందే సెక్స్, న్యూడ్ వీడియో కాల్స్, ప్రేమించాడని మగాడిని నమ్మేసి వాడు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వెళ్లడం ఇవే అమ్మాయిలు చేసే తప్పు.. అలాంటి సందర్భాల్లో నేను ఆడపిల్లని అన్న విషయం వారు గుర్తు పెట్టుకుంటే చాలు.. చాలా వరకు సేఫ్‌జోన్‌లోకి వస్తారు.

హార్డ్‌డిస్క్‌లో అమ్మాయిలు ఏడుస్తూ మాట్లాడిన ఆడియో కాల్స్ నేను స్వయంగా విని.. ఒక ఆడపిల్ల తండ్రిగా నాకు భయమేసి.. ఇలాంటి సైకోల మధ్య ఆడపిల్లని ఎలా కాపాడుకోవాలో.. అర్థం కానీ స్థితిలో ఈ ఆర్టికల్ రాశాను ..

కాదు అతన్ని నమ్ముతున్నారు.

అమ్మాయిలు బీ కేర్‌ఫుల్.. మస్తాన్‌సాయి లాంటి సైకోలు అడుగడుగునా ఉన్నారు. జాగ్రత్త.. ఇలాంటి మాయగాళ్ల వల్లో పడితే మీ జీవితం హార్డ్‌డిస్క్‌లో బందీ అయిపోతుంది. మీరు ఏడ్చినా.. కన్నీటి వరద పాటించినా ప్రయోజనం ఉండదు.

పోలీసులు అరెస్ట్ చేశాక మస్తాన్ సాయి మీడియాతో మాట్లాడుతూ.. ఆ వీడియోలన్నీ నా భార్య, నా ప్రియురాలివి.. వాళ్ళ అంగీకారంతోనే ఆ వీడియోలు రికార్డ్ చేసాను.. అంటున్నాడు.. నిజంగా అతని భార్య అయితే మాత్రం అలా వీడియోలు తీయడానికి ఒప్పుకుంటుందా ? ఇలాంటి సైకోలకి ఈ సమాజంలో బతికే అర్హత లేదు .. చట్టాల్లోని లూప్‌హోల్స్‌ని అడ్డం పెట్టుకుని ఇలాంటి వాళ్లు బయటికి వస్తున్నారు. మళ్లీ కొత్త ప్లాన్‌తో మళ్లీ వేరే అమ్మాయిలకు వల్లో వేసుకుని వాళ్ళ జీవితాలతో ఆడుకుంటారు. ఎల్లవేళలా తల్లిదండ్రులు ఆడపిల్లలను కాపాడుకోలేరు.. కానీ ఇలాంటి సైకోలని మన చట్టాలు ఏమీ చేయలేవి.. ఈ సొసైటీల్లో కొంతమంది ఇలాంటి కామాంధులని కవచాలుగా నిలబడి కాపాడుకుంటారు. ఇలాంటప్పుడు మార్పు రావాల్సింది ఆడపిల్లల్లోనే.. కాస్తంత అప్రమత్తత .. కొద్దిగా మెచ్యూర్డ్‌గా ఆలోచించడం.. ఏది

**- అశోక్ వేములపల్లి**



# బన్నీ స్కిప్..గ్యాసేనా?

'తండేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి అల్లు అర్జున్ వస్తారని ప్రచారం చేసింది చిత్ర బృందం. గీతా ఆర్ట్స్ నుంచి వస్తున్న సినిమా కాబట్టి, బన్నీ ఎంట్రీ గురించి ఎవరూ షాక్ అవ్వలేదు. కాకపోతే ఈమధ్య బన్నీ చాలా ఒడిదుడుకుల్ని ఎదుర్కొన్నాడు. ఈ నేపథ్యంలో ఓ సినిమా వేడుకలో బన్నీ కనిపించబోవడం ప్రత్యేకమే. అందుకే అందరి దృష్టీ.. ఈ ఈవెంట్‌పై పడింది. కానీ బన్నీ రాలేదు. దాంతో కొత్త చర్చకు దారి దొరికింది. బన్నీ ఈ ఈవెంట్‌కు ఎందుకు రాలేదన్న విషయంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

వేదికపై అల్లు అరవింద్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇటీవల అల్లు అర్జున్ విదేశాలకు వెళ్లొచ్చారని, తీవ్రమైన గ్యాస్ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, అందుకే రాలేకపోయారని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఇది చివరి నిమిషంలో చేసిన సర్దుబాటు కాదు. ఈ ఈవెంట్‌కి సందీప్ రెడ్డి వంగా వస్తున్నాడన్న విషయాన్ని ఆదివారం మధ్యాహ్నమే ధృవీకరించింది టీమ్. అంటే.. బన్నీకి ప్రత్యామ్నాయంగా సందీప్‌ని తీసుకొచ్చారన్నమాట. ఈ విషయం ఆదివారం మధ్యాహ్నమే తెలిపోయింది. అయినా ఈవెంట్ వరకూ ఈ విషయాన్ని దాచి పెట్టింది టీమ్.

'తండేల్' అవుట్ పుట్ బన్నీ చూశాడని, దానిపై పూర్తి స్థాయిలో సంతృప్తి దక్కలేదని, స్టేజ్ ఎక్కి 'సినిమా సూపర్ హిట్టు..' అని నమ్మకంగా మాట్లాడలేని పరిస్థితి వచ్చిందని, అందుకే స్కిప్ కొట్టాడని ఓ వర్గం అంటోంది. సంధ్య థియేటర్ లో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్యాన్ని వాకబు చేయడానికి ఆదివారం ఆసుపత్రికి వెళ్లారు బన్నీ వాస్. శ్రీతేజ్‌ని మెరుగైన వైద్యం కోసం విదేశాలకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించార్ట. అంటే.. శ్రీతేజ్ ఆరోగ్యం ఇంకా ఆందోళనకరమైన స్థితిలో ఉన్నట్టే. ఇలాంటి దశలో బన్నీ సినిమా వేడుకలకు హాజరవ్వడం సరైనది కాదని భావించొచ్చు.

**- తెలుగు 360.కామ్ సౌజన్యంతో...**



ఓ అనమాక దర్శకుడు ప్రియాంక చోప్రా ప్యాంటీ బయటకు కనిపించాలని కోరాడు. లోదుస్తులు కనిపించేలా కూచోవాలని పట్టుబట్టాడు. అలా చేస్తే ఆడియన్స్ చూస్తారని, ఆ సీన్ లో అలా చూపించాలని అడిగాడట. అయితే అతడి అసహ్యకరమైన ఆ డిమాండ్ గురించి తన తల్లి మధు చోప్రాకు పీసీ చెప్పుకుంది. 19 వయసులో తాను అలా చేయాలా? చేయలేనని, చివరకు సినిమా నుంచి వైదొలగాలని నిర్ణయించుకుందట. ఫోర్బ్స్ పవర్ ఉమెన్స్ సమ్మిట్‌లో మాట్లాడుతూ, ఆ సమయంలో 19 ఏళ్ల ప్రియాంక తనకు ఎదురైన దారుణ అనుభవాన్ని వెల్లడించింది. స్టైలిస్ట్ కి ఫోన్ చేసి పొట్టి ప్యాంటీని రెడీ చేయాలని దర్శకుడు సూచించాడు. ముందు కూర్చున్న వారు ఆమె ప్యాంటీని చూడగలగాలనేది అతడి ఆలోచన. ఇదే విషయాన్ని నాలుగుసార్లు చెప్పాడు.



# రాజమౌళి ఒక్కసారి కమిటైతే..!

రాజమౌళితో సినిమా అంటే ఎలా లేదన్నా ఒక 3 ఏళ్లు రాసివ్వాల్సిందే. అదే సినిమా రెండు భాగాలు అయితే ఐదేళ్లు మరో సినిమా గురించి ఆశలు వదులుకోవాల్సిందే. సినిమా పక్కన పెడితే కనీసం ఫ్యామిలీతో జాలీ ట్రిప్పులు కూడా రాజమౌళి పర్మిషన్ తీసుకుని వెళ్లాలి. ఆర్.ఆర్.ఆర్. తర్వాత రాజమౌళి మహేష్‌తో సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే మహేష్, ప్రియాంక మీద సీన్స్ షూట్ చేశారని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా విషయంలో రాజమౌళి నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్‌తో ఉన్నట్టు తెలుస్తుంది.

సినిమాకు ఎక్కడ టైం వేస్ట్ కాకుండా పర్ఫెక్ట్ షెడ్యూల్‌తో వస్తున్నారట. ఇప్పటికే అల్యూమినియం ఫ్యాక్టరీలో షూటింగ్ జరుగుతుంది. ఇక ఈ సినిమా కోసం రాజమౌళి కాశి మణికర్ణిక ఘాట్‌సెట్‌ని ఆర్.ఎఫ్.సీలో వేయిస్తున్నట్టు తెలుస్తుంది. అక్కడ సినిమాలో చాలా కీలక సన్నివేశాలు షూట్ చేస్తారని టాక్. ఇక ఫారెస్ట్ సీన్స్ అన్నీ కూడా ఆఫ్రికాలోనే ప్లాన్ చేస్తున్నాడట జక్కన్న. ఐతే త్వరలోనే రాజమౌళి అండ్ టీం ప్రెస్ మీట్ పెట్టి ఎస్ఎస్ఎంబీ-29 ఫుల్ కాస్ట్ అండ్ క్రూని వెల్లడిస్తారని తెలుస్తుంది. ఐతే ఆ ప్రెస్ మీట్ ఎప్పుడన్నది మాత్రం తెలియట్లేదు. ఐతే బాహుబలి, ఆర్ఆర్ఆర్‌లాగా 3 ఏళ్లు కాకుండా మహేష్ సినిమాను ఏడాదిన్నరలో పూర్తి చేసి రిలీజ్ చేయాలని గట్టిగా అనుకుంటున్నాడట రాజమౌళి. మహేష్ కూడా అందుకు ఫుల్ సపోర్ట్ ఇచ్చేందుకు ఓకే చెప్పాడట. సో మహేష్ రాజమౌళి 2027 లోగా సినిమా పూర్తి చేసి ఆ ఇయర్ సెకండ్ హాఫ్‌లో రిలీజ్ చేస్తే మాత్రం రికార్డే అవుతుంది. అలా కాకపోయినా 2028లో వచ్చినా సూపర్‌స్టార్ ఫ్యాన్స్ హ్యాపీ అనేస్తున్నారు. ఎస్.ఎస్.ఎం.బి-29 సినిమా కోసం మహేష్ ఫ్యాన్స్ ఎంతో ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. సినిమాలో మహేష్ లుక్ ఇంకా క్యారెక్టరైజేషన్ హాలీవుడ్ హీరోలను తలపిస్తాయని తెలుస్తుంది. ఆర్ఆర్ఆర్‌తో కేవలం సాంగ్‌తోనే అకాడమీ అవార్డ్ సరిపెట్టుకున్న రాజమౌళి ఈ సినిమాకు మాత్రం మినిమం మూడు నాలుగు కేటగిరిల్లో నామినేట్ అయ్యి ఆస్కార్ టార్గెట్‌తో వస్తున్నారని తెలుస్తుంది. మాస్టర్‌క్రాఫ్ట్ రాజమౌళి సినిమా మొదలు పెట్టడమే ఆలస్యం ప్రాజెక్ట్‌పై ఎలా ఎప్పుడు ఎలాంటి ప్రమోషన్స్ చేస్తూ ఆడియన్స్‌ని ఎంగేజ్ చేయాలో బాగా తెలుసు. సో మహేష్ 29 సినిమా విషయంలో సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషిగా ఉన్నారు.

**- తుపాకి.కామ్ సౌజన్యంతో..**



ఫిబ్రవరి 2, 2025న సాయంకాలం, ఆదివారం పూట చాలామంది టీవీ సెట్లకే అతుక్కుపోయారు. ఎందుకంటే, మళ్లీ ఒక యువరాజు చెలరేగిపోతున్నాడు. ఇండియా టీంలో ఆడింది ఒకే ఒక్క యువరాజు కదా.. ఆ మరో యువరాజెవరంటారా? అచ్చూ ఆ కుర్రాడు యువరాజంత ధాటితో ఆడేందుకు కారకుడు యువరాజ్ సింగే కాబట్టి. ఆ హీరోనే ఇంగ్లాండ్ వర్సెస్ ఇండియా లాస్ట్ ఐదో టీ 20లో 37 బాల్స్ లోనే సెంచరీతో దుమ్మురేపిన అభిషేక్ శర్మ. అసలు యువరాజు, అభిషేక్ గురుశిష్యుల బంధానికి సంబంధించి అభిషేక్ ను యువరాజ్ ట్రైన్ చేస్తున్న తీరుపై గతంలోనే ఒక వీడియో తెగ వైరలైంది. యువరాజ్ అనే గురువుతో తన బంధమెలాంటిది, యువరాజ్ ఇచ్చిన శిక్షణెలాంటిదో ఆ శిష్యుడు అభిషేక్ మాటల్లోనే ఓసారి వినొద్దాం పదండి.

# అభిషేక్ మెరుపుల వెనుక..

# యువరాజ్ శిక్షణ!

ఇంగ్లాడ్-వర్సెస్ ఇండియా చివరి టీ 20లో భారత్ 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. అందులో సగానికెక్కువ పరుగులు అంటే 135 రన్స్ చేసిన మిషన్ పేరు అభిషేక్ శర్మ. ఎంత బ్యాటింగ్ పిచ్ అయినా.. ప్రత్యర్థిపై క్రీజులోకి వచ్చినప్పట్నుంచే ధాటిగా దాడి చేయడమంటే కోలుకోలేకుండా, ఆరంభంలోనే ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నమే. అదే చేశాడు అభిషేక్. అందుకే అభిషేక్ పేరు ఇప్పుడు మళ్లీ మారుమ్రోగుతోంది.

**అభిషేక్ జర్నీ!**

మనం ఈమధ్య కాలంలో ఇండియన్ క్రికెట్ గ్రేట్ వాల్ రాహూల్ ద్రవిడ్ తయారుచేసిన మెరికలను చూశాం. వారిగుంచి విన్నాం. కానీ, భారత క్రికెట్ లో ఓ పెను సంచలనం, కెప్టెన్ కావల్సిన అర్హత ఉండీ కాలేనివాడు, ఆరు బాల్స్ లో ఆరు సిక్సులు కొట్టి ఔరా అనిపించినవాడు.. నాట్ వెస్ట్ సీరీస్ లో ఇంగ్లాండ్ వంటి టీమ్ ను సొంతగడ్డపైనే మట్టికరిపించినవాడు.. క్రికెట్ లో ప్రత్యర్థులతో ఆడి తుత్తునియలు చేసినవాడు.. వన్‌డే వరల్డ్ కప్, టీ-20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, ఇండియా గెలిచిన అన్ని ఫార్మాట్స్ లోనూ సభ్యుడు. 2011 వరల్డ్ కప్ లో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్. బ్లడ్ వామ్టింగ్స్ చేసుకున్నా పట్టువదలని విక్రమార్కుడై వెస్ట్ ఇండీస్ తో 113 రన్స్ చేసిన నాటి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్. దేశం కోసం చిత్తశుద్ధితో ఆడినవాడు.. చివరకు క్యాన్సర్ పైనా పోరాటం చేసి గెల్చినవాడు యువరాజ్ సింగ్. అలాంటి యువరాజంటే అభిషేక్ శర్మకు పిచ్చి క్రేజ్. అదే అభిషేక్‌ను యువరాజ్‌కు శిష్యుడిగా మార్చింది. యువరాజ్ అభిషేక్‌కు శిక్షణ ఇచ్చేలా చేసింది.

**యువరాజ్ సింగ్ వద్ద శిక్షణ తన ఆలోచనా విధానాన్నే మార్చేసిందంటాడు అభిషేక్. తన ఆత్మవిశ్వాసం ఇనుమడించడంలో యువరాజ్ ఎంత ప్రత్యేకమో ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ చెప్పుకొచ్చాడు.**

భారత క్రికెట్లో ఇప్పుడు 25 ఏళ్ల అభిషేక్ భవిష్యత్ సూపర్ స్టార్. తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్ నే ఎంతో ఆకట్టుకునేలా ఆరంభించి దూకుడు ప్రదర్శిస్తున్న గడుగ్గాయి. టెస్ట్, వన్డే, టీ20 ఇలా మూడు ఫార్మాట్లలోనూ కీలకపాత్ర పోషించే స్థాయిలో స్టేబుల్ క్రికెటర్‌గా భవిష్యత్ భారతపు అంచనాల్లో అభిషేక్ పేరు తప్పకుండా ఉంటుంది. పైగా బౌలర్‌గా కూడా రాణించగల్గిన సత్తా అభిషేక్ ను ఆల్ రౌండర్‌గా నిలబెట్టేది. ఫీల్డింగ్ లోనూ అభిషేక్ నైపుణ్యం అబ్బురపరుస్తుంది. 2016లో ఇండియా అండర్ 19 జట్టుకు ప్రాతినిథ్యం వహించడంతో అభిషేక్ ప్రొఫెషనల్ క్రికెట్ లైఫ్ జర్నీ పట్టాలెక్కింది. పృథ్వీషా నేతృత్వంలో న్యూజిలాండ్ లో కప్పు గెల్చుకున్న ఆ జట్టులో అభిషేక్ కీలక ఆటగాడు. 2018లో అభిషేక్ ఆటకు ఫిదా అయిన ఢిల్లీ డేర్ డేవిల్స్ అతణ్ని 55 లక్షలకు కొనుగోలు చేసింది. అలా ఐపీఎల్ ఆరంగ్రేటంలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌పై 19 బంతుల్లోనే 46 పరుగులు చేసి క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జట్టు కట్టాడు.

**ఇక యువరాజ్‌తో అభిషేక్ బంధం, శిక్షణ!**

ఇదీ యువరాజ్ సింగ్ తాజాగా ఇంగ్లాండ్‌పై ఆదివారం రోజు 13 సిక్సులు, 7 ఫోర్లతో చెలరేగి 135 రన్స్ బాదిన తన శిష్యుడు అభిషేక్ గురించి చేసిన తాజా పోస్ట్. తాను ఏవిధంగానైతే అభిషేక్‌ను చూడాలనుకున్నాడో ఆ విశ్వరూపాన్ని ఇప్పుడు అభిషేక్ చూపిస్తున్నాడంటూ కొనియాడాడు యువరాజ్ సింగ్.

తనలో ఉన్న బలాన్ని తనకు గుర్తు చేస్తూనే.. తనలో ఉన్న బద్ధకాన్ని, జాఢ్యాన్నీ పారద్రోలినవాడు యువరాజ్. అలా తన క్రికెట్ నైపుణ్యంలోనూ, ఫిట్ నెస్ లోనూ యువరాజే తన ప్రధాన గురువంటాడు అభిషేక్.

అయితే, యువరాజ్ సింగ్ వద్ద శిక్షణ ఏం ఆషామాషీగా జరగలేదు. అభిషేక్ సోమరితనానికి నిత్యం తిట్ల దండకం తప్పేది కాదు. ఆ వీడియోసూ గతంలో వైరలయ్యాయి. 2024లో హరారేలో జింబాబ్వేపై టీ20లో 47 బంతుల్లోనే అభిషేక్ సాధించిన సెంచరీ తర్వాత యువరాజ్ సోషల్ మీడియా ద్వారా ఆ వీడియో షేర్ చేశాడు.

ఆ క్రమంలో.. రోమ్ ఒక్కరోజులో నిర్మించబడలేదు. నీ మొదటి అంతర్జాతీయ సెంచరీ ప్రయాణంలో అభిషేక్‌కు అభినందనలు. ఇంకా చాలామంది అభిషేక్‌లు ఇండియన్ టీమ్‌లోకి రాబోతున్నారంటూ ఆ వీడియోను ఎక్స్‌లో షేర్ చేశాడు యువరాజ్.

అంతకుముందు తొలి టీ20లో అదే జింబాబ్వేపై అభిషేక్ డకౌట్ అయ్యాడు. ఆ మ్యాచ్ లో భారత్ జింబాబ్వేపై 13 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. కానీ, ఆసక్తికరమైన మరో విశేషమేంటంటే అభిషేక్ 17 బాల్స్‌లో 50 రన్స్ కొట్టిన సెకండ్ బెస్ట్ అయితే.. గతంలో ఇదే ఇంగ్లాండ్‌తో 2007 టీ20 వరల్డ్ కప్‌లో యువ రాజ్ సింగ్ 12 బంతుల్లోనే 50 రన్స్ బాదిన ఫస్ట్ బెస్ట్. అలా ఈ రికార్డ్స్ రెండూనూ గురు, శిష్యుల పేరుపైనే నమోదయ్యాయి. యువరాజ్ కంటే ముందు రాహూల్ ద్రవిడే అభిషేక్‌కూ మెంటార్. తాను అండర్ 19 జట్టులో ఆడుతున్నప్పుడు నీ సహజసిద్ధమైన ఆటనే ఆడాలి. దాన్నే మెరుగుపర్చుకోవాలి. నీ బ్యాటింగ్, బౌలింగ్ శైలిలో ఎలాంటి లోపాలు లేవు. కాకపోతే నిన్ను నువ్వు ఎంత మెరుగుపర్చుకుంటే నీకంత లైఫ్ ఉంటుందని రాహూల్ ద్రవిడ్ హితబోధ చేసేవాడట. ఆ మాటలు ఎప్పటికీ గుర్తుంటాయంటాడు అభిషేక్. అది కరోనా కాలం. దేశమంతా లాక్ డౌన్. అదిగో ఆ సమయంలో యువరాజ్‌తో జట్టు కట్టాడు అభిషేక్. యువరాజ్ సింగ్ అభిషేక్ శర్మను ట్రైన్ చేస్తున్న జిమ్, మైదానంలోని వీడియో క్లిప్ గత కొన్నేళ్ల క్రితం వైరల్‌గా మారింది. దాన్ని యువరాజ్ సింగ్ కూడా తన ట్విట్టర్ ప్రస్తుత ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అభిషేక్ యువరాజ్ దగ్గర నాల్గేళ్లపాటు తీవ్రమైన శిక్షణ పొందాడు. తన దృష్టిలో యువరాజ్ సింగ్ ఓ లెజెండ్ అంటాడు అభిషేక్. ఆ నమ్మకంతోనే యువరాజ్‌ను ఒప్పించి ఆయన దగ్గర శిక్షణ తీసుకున్నాడు.



యువరాజ్ సింగ్‌తో మాట్లాడితే.. తాను మాత్రం సంతోషంగానే ఉన్నట్టు చెప్పాడు. తన కుటుంబీకుల్లాగానే అది మంచి ప్రారంభమే.. అధైర్యపడకు, నీ సహజమైన ఆట ఆడుతూ వెళ్లంటూ భుజం తట్టాడని అభిషేక్ చెప్పుకొచ్చాడు ఆ తర్వాత.

2011 ప్రపంచకప్ విజయపు హీరోగా యువరాజ్ అంటే అభిషేక్ కు ఆరో ప్రాణం. అలా అంతగా యువరాజ్‌పై క్రేజ్ కనబర్చిన అభిషేక్ అదే యువరాజ్ శిక్షణలో రాటుదేలి.. మళ్లీ అదే యువరాజ్ ఫామ్ స్పిరిట్ ను రిపీట్ చేస్తూ సిక్సర్లతో చెలరేగడంతో ఇప్పుడు వీరి గురు, శిష్యబంధం ఓసారి చర్చించుకోవాల్సి వస్తోంది.

బ్రెట్ లీ, మోర్కెల్ వంటి బౌలర్లను ఎదుర్కోవడాన్ని ఛాలెంజింగ్‌గా భావించే అభిషేక్ కు.. కేన్ విలియమ్సన్ నాయకత్వమంటే ఇష్టం. అన్ని కాలాల్లోనూ కేన్ విలియమ్సన్ కెప్టెన్సీ అంటే ముచ్చటపడతాడు. ఐపీఎల్ లో కేన్ విలియమ్సన్ తో పని చేయడంతో.. ఆయనలోని నిగ్రహం, ప్రశాంతత వంటివి చూసి చాలా నేర్చుకున్నానంటాడు ఈ 25 ఏళ్ల భారత యువ కెరటం. మొత్తంగా ఇప్పుడు భారత యువ సంచలనంగా ఇంగ్లాండ్ తో చివరి టీ20లో దుమ్మురేపి భవిష్యత్ తారగా ట్రెండింగ్ స్టారయ్యాడు అభిషేక్.

**- బాతాఖానీ.ఇన్ సౌజన్యంతో...**

# నాస్తిక మేళ కార్యక్రమం జయప్రదం చేయండి




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఈనెల 8, 9 తేదీల్లో గుంటూరు జిల్లా మంగళగిరిలో జరగనున్న 33వ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క క్రిష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం అంబేద్కర్ విజ్ఞాన మందిరం వద్ద 33వ జాతీయ నాస్తిక మేళా కరపత్రాలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మిస్క కృష్ణయ్య, డిటిఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కోత ధర్మారావు, సామాజిక న్యాయపోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నగర కార్యదర్శి కానుకూర్తి గోవింద్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాకోటి రాంబాబు, మాలమహానాడు జిల్లా నాయకులు ముచ్చా శ్యామ్, చింతాడ కృష్ణలు మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని సైంటిఫిక్ టెంపర్‌ని అభివృద్ధి కోసం జరిగే రెండు రోజుల సదస్సులను హాజరై శాస్త్రీయ అవగాహన మూఢవిశ్వాసాల నిర్మూలన, ఖగోళ విజ్ఞానము, మతతత్వము పెరుగుతున్న ఫాసిజం నాస్తిక కార్యచరణ అనే అంశాలపై చర్చ గోష్టి జరుగుతున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అంపోలు కైలాస్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు లోపింటి తేజేశ్వరరావు తదితులున్నారు.



రథసప్తమి వేడుకలలో భాగంగా ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది రథసప్తమి రోజున తనవంతు భక్తులకు ఏదో ఒక విధంగా సేవ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**- సత్యంన్యూస్, శ్రీకాకుళం**

# భక్తుల సంతృప్తే లక్ష్యం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అరసవల్లి ఆలయానికి విచ్చేసిన భక్తుల సంతృప్తే తమ లక్ష్యమని హర్షవల్లి లయన్స్‌క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ కరణం శోభారాణి పేర్కొన్నారు. రథసప్తమి సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య ఆహార శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హర్షవల్లి లైన్స్ క్లబ్ తరఫున ఇంత భారీ ఎత్తున ఆహార వైద్య ఉచిత శిబిరాన్ని హర్షవల్లి లయన్స్‌క్లబ్ ప్రారంభించడం తనకు చాలా ఆనందదాయకమన్నారు. తన జోన్ పరిధిలో హర్షవల్లి లైన్స్ క్లబ్ చేసిన ఈ సేవకి తన ధన్యవాదాలు తెలియజేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు హారికాప్రసాద్, అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథనాయుడులు మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని, ఉచిత ఆహారం, మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్, ఫ్రూటీ ప్యాకెట్లను ఐదువేల మందికి పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ వూన రంగనాథ్, వైద్యులు డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, మేడిశెట్టి స్వరూప్, కరణం హారిక, కరణం మౌనిష్, హర్షవల్లి లయన్స్ క్లబ్ కార్యదర్శి మణిశర్మ, సభ్యులు నిహార్, జేఎన్‌టీ నాయుడు, జ్యోతిర్మయి, చంద్రమౌళి, గుడ్ల గౌతం, లక్ష్మీపతి, లక్ష్మీకాంత్‌లు పాల్గొన్నారు.



# భక్తుల సేవలో మాజీ సైనికులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్‌మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం రథసప్తమి రోజున పుష్కరణి దక్షిణ వైపున ఉన్న సాధారణ భక్తుల క్యూలైన్ వద్ద పాలు, మజ్జిగ, బిస్కట్ ప్యాకెట్, మంచి నీటిని అందించినట్లు జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం తెలియజేశారు. సూర్య నారాయణ స్వామి వారి దర్శనంకోసం వచ్చిన భక్తులకు తమవంతు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని మీడియాకు తెలియజేశారు. సైనికులుగా సర్వీస్‌లో ఉన్నప్పుడు దేశసేవ చేశామని, ఇప్పుడు మాజీ సైనికులుగా సొసైటీకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన కలెక్టర్, ఈఓ, మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్‌మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం చైర్మన్ పి.ఈశ్వరరావు, హానరరీ ప్రెసిడెంట్‌లు బర్రి సంజీవరావు, ఎస్.లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ పి.మురళీధరరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎస్.రామకృష్ణ, కోశాధికారి ఎం.సింహాచలం, కరెస్పాండెంట్ టి.జనార్ధన్, అడ్వైజర్‌లు బి.ఎన్.మూర్తి, పి.పద్మావతి, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు బి.రాంబాబు, డి.వాసుదేవరావు, కె.రాజశేఖర్, కె.రాజేంద్రప్రసాద్, సీహెచ్ రామారావు, ఇ.రాజారావు, పి. చిన్నారావు, ఎమ్.రాములు, ఎస్.అప్పలసూరి, బి. చిన్నప్పన్న, జి. రామారావు, ఎ. మురళి, ఎం.శ్రీనివాస్, డి.భారతి, పి.రంగనాథం, పి.నారాయణమూర్తిలు పాల్గొన్నారు.



'సత్యం'లో ప్రకటనల కొరకు సంప్రదించండి
8019 221 221

డ్రైవర్లు కావలెను
సాయిప్రియ ట్రావెల్స్
శ్రీకాకుళంలో పని చేయుటకు
డ్రైవర్లు కావలెను
కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం కావలెను.
CONTACT:
9440001447, 8341163666

భాస్కర టూర్స్ & ట్రావెల్స్
ఆన్‌లైన్ వర్క్స్
ఇ-రిజర్వేషన్, బస్ టిక్కెట్స్, వాల్వో ఎ/సి, నాన్ ఎ/సి, రైల్వే, ఫ్లైట్ టిక్కెట్స్ మొదలైనవి చేయబడును.
ఆర్ట్స్ కాలేజ్ రోడ్, అంబేద్కర్ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం.
సెల్: 77320 63656, 80967 20076
btsrikakulam@gmail.com

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషిన్లు, ఫేషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషిన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

మెట్రో సోఫా వర్క్స్
అన్ని రకముల సోఫాలు, ఫర్నిచర్ మేనుఫేక్చర్స్ (హోల్‌సేల్ & రిటైల్)
షాపు నెంబరు 1, కొన్నవీధి, వన్‌వే ట్రాఫిక్ రోడ్డు, మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం
సెల్: 83094 81129

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ॥ వాల్మ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
Near Surya Mahal Theatre
Women's College Road,
Srikakulam - 532 001

# సామాన్యుడే.. ప్రత్యక్ష నారాయణుడు

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

జిల్లా అధికారులు, పాలకులు ముందునుంచి ప్రకటించినట్టే అరసవల్లి రథసప్తమి ప్రధాన వేడుకకు సామాన్య భక్తుడికే అగ్రతాంబూలం లభించింది. ప్రతీ ఏడాది వీఐపీలు, వీవీఐపీలు, డోనర్ల పేరుతో పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి రావడం, దీంతో సామాన్య భక్తులు దర్శించుకోలేక గగ్గోలుపెట్టడంతో ఈసారి వారికే పెద్దపీట వేశారు. సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించడానికి కొన్ని సమయాల్లో వీఐపీల దర్శనానికి కూడా బ్రేక్ ఇవ్వడం ఇందుకు నిదర్శనం. ఇప్పటి వరకు జరిగిన రథసప్తమి వేడుకలతో పోల్చుకుంటే ఈ ఏడాది ఎక్కడికక్కడ భక్తులు గంటల తరబడి క్యూలైన్‌లో వేచివుండే పరిస్థితి తప్పింది. అయితే దీనిపై సరిగా పబ్లిసిటీ చేయకపోవడం, టిక్కెట్లు ఎక్కడిస్తున్నారో స్పాట్‌లో అనౌన్స్‌మెంట్ లేకపోవడం వంటి చర్యల వల్ల అరసవల్లి ముఖద్వారం వరకు వెళ్లిపోయిన భక్తులు అక్కడి నుంచి ఎంట్రన్స్ లేదని తెలుసుకొని మళ్లీ తోట జంక్షన్ వద్దకు వచ్చి టిక్కెట్లు తీసుకొని సంబంధిత క్యూలైన్‌లోకి వెళ్లాల్సి వచ్చింది. రథసప్తమి రోజున దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఏయే ఏర్పాట్లు ఎక్కడెక్కడ చేస్తున్నాం అనే అంశాల మీద పోలీసులకు, అక్కడ డ్యూటీలో ఉన్న మిగిలిన ఉద్యోగులకు, వాలంటీర్లకు వారం రోజుల ముందునుంచీ ఒక మాక్ డ్రిల్ నిర్వహించివుంటే ఈ సమస్య తలెత్తేదికాదు. అలాగే సామాన్య భక్తులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు అక్కడ ఎవరూ లేకపోవడంతో పోలీసులనే ఆశ్రయించాల్సివచ్చింది. రోడ్డు మీద జనాలు గుమికూడకుండా చూడటం, క్యూలైన్‌లో తొక్కిసలాట లేకుండా వ్యవహరించడంలో బిజీగా ఉన్న పోలీసులకు ఏ లైన్ ఎక్కడి నుంచి మొదలవుతుందో తెలీలేదు. రథసప్తమిని



రాష్ట్రపండుగగా ప్రకటించడం వల్ల ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు వచ్చినా ఎక్కడా తొక్కిసలాట జరగలేదు. కాకపోతే రూ.500, రూ.300 టిక్కెట్లు తీసుకుంటే వేగంగా దర్శనమైపోతుందని భావించిన భక్తులు ఉచిత దర్శనానికి వచ్చినవారికంటే ఎక్కువసేపు లైన్‌లో వేచివుండాల్సిన పరిస్థితి వచ్చింది. స్థానిక 80 అడుగుల రోడ్డులో వాహనాలు పార్క్ చేసిన తర్వాత మళ్లీ మెయిన్‌రోడ్డుకు రాకుండా అరసవల్లి తోట మీదుగా క్యూలైన్లకు చేరుకునే ఏర్పాట్లు చేసినా ఇంతవరకు అటువంటి దారివుందని భక్తులకు తెలియకపోవడం, ఏ వాలంటీరూ ఆ దిశగా భక్తులను మళ్లించకపోవడం వల్ల పసగాడ నారాయణ మిల్లు జంక్షన్ నుంచి నడవాల్సిన పరిస్థితి కనిపించింది. వాస్తవానికి మంగళవారం ఉదయం 9 గంటల తర్వాత భక్తుల రద్దీ పెరిగినా ఎక్కడా కిటకిటలాడిన క్యూలైన్లు కనిపించలేదు. కారణం.. ఉచిత, రూ.100 దర్శనానికి ఒక మార్గం, రూ.300, రూ.500, డోనార్, శీఘ్రదర్శనం పాస్‌లకు మరోవైపు మార్గాన్ని సూచించడం వల్ల అరసవల్లికి నాలుగు వైపుల నుంచి క్యూలైన్లు నడవడంతో దర్శనం త్వరగానే ముగిసింది. కాకపోతే గార, ఒప్పంగి మీదుగా వచ్చేవారు రూ.500 నుంచి రూ.100 వరకు టిక్కెట్ తీసుకోవాలంటే అమ్మవారి కోవెల దగ్గర ఒక టిక్కెట్ కౌంటర్ పెట్టివుంటే మరింత ప్రయోజనకారిగా ఉండేది. అలా కాకుండా వారంతా జియో పెట్రోల్‌బంక్ వద్ద టర్న్ తీసుకొని కోనేరు పక్క నుంచి మళ్లీ అరసవల్లి తోట వైపు వచ్చి టిక్కెట్ తీసుకోవడం దూరాభారంగా కనిపించింది.



### పెదవి విరిచిన దోనర్లు

అరసవల్లి ఆలయ అభివృద్ధి కోసం విరాళాలిచ్చిన డోనర్లకు ముందుగానే పాస్‌లు ఇచ్చే అంశంలోనే ఈసారి పెద్ద ఎత్తున కోతలు విధించారు. దీనికి అనేక కారణాలున్నాయి. ప్రతీ ఏడాది డోనర్ పాస్ పట్టుకొని వస్తున్నవారి సంఖ్యకు, కార్యాలయం రిజిస్టర్‌లో ఉన్న డోనర్ల జాబితాకు సంబంధం లేకపోవడంతో సామాన్యుల కంటే డోనర్ల తోపులాటే ఎక్కువ ఉండేది. ఈసారి డోనర్ పాస్‌లు తగ్గించినా తమకు సరైన ప్రోటోకాల్ లభించలేదని, తమను కూడా క్యూలైన్‌లో నిల్చోబెట్టి ఆలయ ముఖద్వారం వద్దకు వెళ్లేసరికి సామాన్య భక్తులతో కలిపేయడం వల్ల సరిగ్గా దర్శనాలు కాలేదని పెదవి విరిచినవారి సంఖ్య ఎక్కువగా ఉంది. అలాగే ఉచితంగా దర్శనం చేసుకునేవారి కంటే టిక్కెట్ తీసుకున్నవారు ఎక్కువసేపు ఎండలో నిలబడాల్సిరావడంతో విసుక్కున్నారు. అయితే ఎక్కడా క్యూలైన్లు నిలిచిపోవడమనే ప్రసక్తి లేకపోవడంతో ఎటువంటి టిక్కెట్‌కైనా గంటలో దర్శనమయ్యే ఏర్పాట్లకు మాత్రం హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

### ముందుగా అభిషేకించాల్సింది వీరికే

ఏడాదికోసారి మాత్రమే జరిగే ఉత్సవానికి ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా ఎక్కడో ఓ చోట అసంతృప్తో, అపశృతో కనిపించకమానదు. కేవలం కిందిస్థాయి సిబ్బందితో మాట్లాడి మానిటర్ చేస్తే సరిపోయేచోట స్వయంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, కేంద్రమంత్రిలు సామాన్యుల్లో కలిసిపోయి అసామాన్యంగా పనిచేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు బహుశా ఆ పేరు పెట్టడం చూస్తేనే వారి తల్లిదండ్రులు సూర్యనారాయణ స్వామి భక్తులను అర్థమవుతుంది. దినకర్ అని పేరు పెట్టుకున్నందుకో,





లేదా తన హయాంలో రథసప్తమి వేడుకలు జరుగుతున్నాయో తెలీదు కానీ స్వయంగా కలెక్టరే ప్రధాన ద్వారం వద్ద నిలబడిపోయి క్యూను క్రమబద్ధీకరించారు. భక్తులను పలకరించి ఏర్పాట్లపై ఆరాతీశారు. సోమవారం అర్ధరాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో పోలీసు బందోబస్తును స్వయంగా పరిశీలించిన ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ఉదయం తన తల్లిదండ్రులను తీసుకువచ్చి దర్శనం చేయించిన అనంతరం సంప్రదాయ వస్త్రాలను మార్చేసి యూనిఫాం తొడిగి రంగంలోకి దిగిపోయారు. భక్తుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని రథసప్తమికి ముందురోజే వార్నింగ్ ఇచ్చిన ఎస్పీ అరసవల్లి ముఖద్వారం దగ్గర ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌లో నిలబడే మొత్తం పర్యవేక్షించారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్న తర్వాత సామాన్య భక్తులకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని స్వయంగా వీఐపీలను కన్విన్స్ చేశారు. రూ.500 టిక్కెట్ కొనుగోలు చేసి తాము వచ్చామని, ఇక్కడ అందరితో పాటుగా తమను విడిచిపెట్టడం సరికాదని ప్రశ్నించినవారికి ఓపిగ్గా సమాధానం చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ ప్రతీ క్యూలైన్‌కు కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగారు. ఒప్పంగి వైపు నుంచి వచ్చే క్యూలైన్‌లో చాలా దూరం వరకు భక్తులు నిలిచిపోయారని ఓ సందర్భంలో వచ్చిన సమాచారం మేరకు ఆలయంలో మిగిలినవారి దర్శనాలకు బ్రేకిచ్చి ముందుగా ఆ లైను సగం మేర తరిగేటట్టు వ్యవహరించారు. సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట నుంచి జరిగిన క్షీరాభిషేకానికి రాని డోనర్లు, ఆ తర్వాత నెమ్మదిగా రావడంతో వీరిని పట్టించుకునే నాథుడు లేకపోయాడు. అరసవల్లిలో ఉంటున్నవారికి డివిజన్‌కు నాలుగు పాస్‌ల చొప్పున శీఘ్రదర్శనం పేరుతో సోమవారం రాత్రి పంపిణీ చేశారు. వీరంతా ఒకేసారి దర్శనానికి రావడంతో ఒక సందర్భంలో కిక్కిరిసినట్టు కనిపించినా, ఆ తర్వాత అన్నింటినీ అధికారులు క్రమబద్ధీకరించుకుంటూ వచ్చారు.

ఈ ఏడాది రథసప్తమికి ఆదిత్యుని దర్శనానికి వచ్చే భక్తులు, డోనర్ల కోసం పాస్‌లు ముద్రించే బాధ్యతను యుగంధర్‌కు ఆయల ఈవో అప్పగించారు. అధికారుల ఆదేశాలతో పాస్‌లు ముద్రించిన యుగంధర్ కొన్నింటిని మాత్రమే ఆలయ అధికారులకు అప్పగించాడని తెలిసింది. ఆలయ సిబ్బందిని యుగంధర్ ఇంటికి ఈవో పంపించి పాస్‌లు తెప్పించారని సమాచారం. ముద్రించిన పాస్‌ల్లో కొన్నింటిని యుగంధర్ అంటిపెట్టుకొని పత్తా లేకుండా పోయాడు. వీటి కోసం యుగంధర్‌ను ఈవో సంప్రదించినా అందుబాటులో లేరని తెలిసింది. నాలుగు రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్‌చేసి విధులకు హాజరు కాలేదని ఆలయ సిబ్బంది చెబుతున్నారు.

డోనర్ పాస్‌లతో పోలీసుల కుటుంబ సభ్యులు, వారి బంధువులు దర్శనాలకు వెళ్లినట్టు విమర్శలు ఉన్నాయి. మీడియాలో కొందరికి పోలీసుల ద్వారా డోనర్ పాస్‌లు అందినట్టు ఆరోపణలున్నాయి. వీఐపీలు లిస్టులో కూటమి కార్యకర్తలను చేర్చి దర్శనాలకు అనుమతి ఇవ్వడం వల్ల డోనర్, క్షీరాభిషేకం పాస్‌లతో వచ్చిన వారికి అర్ధరాత్రి 1.30 తర్వాత దర్శనాలకు అనుమతిచ్చారు. దీంతో ఈ క్యూలైన్‌లో పాస్‌లు పట్టుకొని నిలబడినవారు పోలీసులతో వాదనకు దిగారు.

## భక్తుల సేవలో క్రెడాయ్

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు క్రెడాయ్ ప్రతినిధులు సేవలందించారు. భారీగా హాజరైన భక్తులకు అరసవల్లి రోడ్డులోని ధనలక్ష్మి బ్యాంక్ వద్ద క్రెడాయ్ శ్రీకాకుళం నుంచి ఆహారం, వివిధ రకాల శీతల పానీయాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ శ్రీకాకుళం జిల్లా చైర్మన్ గురుగుబెల్లి రాజు, జిల్లా అధ్యక్షులు హారికా ప్రసాద్, సభ్యులు సిరిగుడి ఏకాంబేశ్వరరావు, సిరిగుడి లావణ్యకుమార్, వీర ఘట్టపు బాలమురళీ, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొని భక్తులకు స్వయంగా ఆహారాన్ని పంపిణీ చేశారు.






అరసవల్లి రథసప్తమికి పోటెత్తే భక్తుల ఆకలి తీర్చడానికి మంగు వారితోట టీడీపీ నాయకుడు దాస్యం రాంబాబు(నాని) మిత్రబృందం నడుం బిగించింది. ఈ మేరకు వీరికి కేటాయించిన కోనేరు వెనుక భాగంలో భారీఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉంగటి రమణ, చిట్టిబాబు మాస్టారు, గంగు రమణ, గంగు రాజు, గొలివి ధనుంజయ, శిమ్మ నర్సింహమూర్తిలతో పాటు ఖాజీపేట, కొత్త పేటకు చెందిన దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు.

**– సత్యంన్యూస్, శ్రీకాకుళం**

## బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్రమంత్రి

**(సత్యంన్యూస్, టెక్కలి)**

శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 9న నిర్వహించనున్న 30వ రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కోటబొమ్మాళి మంత్రి అచ్చెన్నాయుడు పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు వరసగా సిక్కోలులో 10 రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించి 11వ సారి నిర్వహించేందుకు సిద్ధమవుతుండడాన్ని అభినందించారు. ఈ విధంగా పోటీలు నిర్వహించి బాడీ బిల్డర్స్‌ను ప్రోత్సహిస్తున్న ఏపీ బాడీ బిల్డర్స్ అసోసియేట్ అసోసియేషన్ సెక్రటరీ వి.విజయ్‌కుమార్ కృషి అభినందనీయమన్నారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ నగరంలో పీఎస్ఎన్ఎం స్కూల్లో 30వ మిస్టర్ ఆంధ్ర ఛాంపియన్ షిప్ –2025 నిర్వహించనున్నామని, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ.1.25 లక్షలు క్యాష్ అవార్డు ఇవ్వనున్నట్టు




తెలిపారు. క్రీడాకారులకు మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం కల్పిస్తామన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ మెంబర్ కింజరాపు హరివరప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కోశాధికారి తిరుమలరావు ఇప్పిలి, బి.సూరిబాబు, శరత్ చందర్, విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

## బొద్దూరు పాఠశాలకు ప్రవాసభారతీయులు



**(సత్యంన్యూస్, సంతకవిటి)**

బొద్దూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఎన్నారైలు సందర్శించారు. ప్రతిఒక్కరు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలన్నారు. ప్రొఫెసర్ ఫ్రేమ్ జైయన్, జగన్ లంక, శ్రీధర్‌లు 9, 10వ తరగతి విద్యార్థులతో వారికి మోటివేషనల్ క్లాసులు అందించి వారితో ప్రశ్నలు వేయించారు. భారతీయ పాఠశాలలకు, అమెరికా పాఠశాలలకు తేడాలను, ఇతర దేశాల విద్యార్థులతో ఎలా ఫ్రెండ్‌షిప్ చేయాలి, అమెరికాలో భోజన పద్ధతులు వివరించారు. కొంతమంది విద్యార్థులకు అమెరికన్ డాలర్లను అందజేశారు. వారు విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాల పనితీరు బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు దామోదర్ రావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, భవాని ప్రసాద్, సూర్యకుమారి, పురుషోత్తమ, కృష్ణరమేష్ తదితరులు పాల్గొన్నారు.









అరసవల్లి సూర్యదేవుని దర్శించుకున్న పలాస ఎమ్మెల్యే దంపతులు



సూర్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.